నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023
RANGAREDDY
పేజీలు PAGES : 12





సీఎం కేసీఆర్ సభకు ముస్తాబవుతున్న వేదిక

# నేడు సీఎం కేసీఆర్ రాక

## కల్వకుర్తి ప్రజా ఆశీర్వాద సభకు హాజరు

## ఏర్పాట్లు పూర్తి చేసిన ప్రజాప్రతినిధులు

కల్వకుర్తి, నవంబర్ 18: ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ నేడు కల్వకుర్తికి రానున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. మధ్నాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సర్వం సిద్ధం చేశారు. కల్వకుర్తి- పాలమూరు ప్రధాన రహదారిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల సమూహం పక్కన సభ జరుగనున్నది. సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో డీఎస్పీ పార్థసారథితో పాటు పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు

# బీఆర్ఎస్ పాలనలోనే మైనార్టీల సంక్షేమం

అంజయ్య యాదవ్‌ను మరోసారి గెలిపించుకోండి

9

- మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- మైనార్టీ సంక్షేమానికి రూ.వేల కోట్ల వెచ్చింపు
- కాంగ్రెస్ నేతల మాటలను నమ్మి మోసపోవద్దు..
- ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో హోంమంత్రి మహమూద్ అలీ



సమ్మేళనంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ, చిత్రంలో షాద్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్



సెంటర్ స్ప్రెడ్‌లో..

- తెలంగాణ అమరులను అవమానించిన కాంగ్రెస్ పార్టీ
- అమరుల ఆత్మ ఘోషకు 'సారీ'తో సరిపెట్టిన చిదంబరం
- తెలంగాణ ఉద్యమ గాయాన్ని మళ్లీ రగిల్చేలా వ్యాఖ్యలు
- భగ్గుమంటున్న అమర వీరుల కుటుంబాలు, ప్రజలు

# చంపినోడే అయ్యో అంటే..

కాంగ్రెస్ దుర్నీతిని ఎండగడుతున్న ఉమ్మడి జిల్లా ప్రజానీకం

**తెలంగాణ ఉద్యమ సమయంలో** కాంగ్రెస్ అనుసరించిన విధానాలను తల్చుకుంటే ఇప్పటికీ ప్రజల రక్తం ఉడుకుతది. అలాంటిది తాజాగా కేంద్ర మాజీ మంత్రి చిదంబరం చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. 'అమరుల చావుకు మా(కాంగ్రెస్) బాధ్యత లేదు.. సారీ..' అంటూ చెప్పడంపై ప్రజలు మండిపడుతున్నారు. డిసెంబర్ 9న చేసిన ప్రకటనను కాంగ్రెస్ వెనక్కి తీసుకోవడంతోనే ఉమ్మడి జిల్లాకు చెందిన ఎందరో యువకులు, విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. ఆ మరణాలతో తమకెలాంటి సంబంధం లేదని చిదంబరం వ్యాఖ్యానించడంపై అమరుల కుటుంబాలు, తెలంగాణ వాదులు భగ్గుమంటున్నారు. సాఫీగా సాగాల్సిన రాష్ట్ర విభజనను వివాదాస్పదం చేసిన వ్యక్తే మళ్లీ వచ్చి పశ్చాత్తాపం ప్రకటించడం.. 'చంపినోడే..అయ్యో' అని ఏడ్చినట్లు ఉందని ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఎద్దేవా చేస్తున్నది. అమరుల ఆత్మలకు అవమానం కలిగేలా మొక్కుబడి 'సారీ'తో సరిపెట్టి తెలంగాణ ఉద్యమ గాయాన్ని మళ్లీ రగిల్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో శవ రాజకీయం చేసిన కాంగ్రెస్ దుర్నీతిని ఎండగడుతున్నారు. నాడు ఆత్మబలిదానాలను చూసి చలించిన కేసీఆర్ ఇక ఒక్క ప్రాణం కూడా పోకూడదని సంకల్పించారని గుర్తు చేస్తున్నారు. 'ఏదైనా నాతోనే తేలిపోవాలె.. నేను సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో.. ఏదో ఒకటి జరగాలని' అని కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి చావు అంచులవరకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించిన సంగతి కాంగ్రెస్ నేతలకు తెలువదా అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ఒక్క 'సారీ'తో ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నదని.. అయినా తమ మద్దతు బీఆర్ఎస్‌కే అని చెబుతున్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 18(నమస్తే తెలంగాణ)

## కాంగ్రెస్సే నా బిడ్డను బలి తీసుకున్నది..

ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నా.. తెలంగాణ విషయంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెతక వైఖరి అవలంబించింది. అలాంటి పరిస్థితిలో తెలంగాణ రాదేమోనని నా కుమారుడు తిరుమలేశ్ ఆత్మబలిదానం చేసుకున్నాడు. ప్రత్యేక తెలంగాణపై కాంగ్రెస్ చేసిన నిర్లక్ష్యమే నా కొడుకును బలితీసుకున్నది. చేతికొచ్చిన కొడుకు చనిపోవడం.. అనారోగ్యంతో నా భర్త మంచాన పడటంతో ఎలా జీవించాలో తెలియని తరుణంలో సీఎం కేసీఆర్ అండగా నిలిచారు. రూ.10లక్షల ఆర్థిక సాయం అందించడంతోపాటు, నా చిన్న కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.నా బిడ్డలాంటి ఎంతోమంది అమరవీరులు కలలుగన్న తెలంగాణను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారు.

-నరాల వీరమణి, అమరవీరుడు తిరుమలేశ్ తల్లి, ఇబ్రహీంపట్నం



## ముదిరాజ్‌లను మోసం చేసింది కాంగ్రెస్సే



9

బీఆర్ఎస్‌కు సంఘీభావం తెలుపుతున్న ముదిరాజ్ నాయకులు, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి

- వారి అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి..
- పండుగ సాయన్న విగ్రహాల ఏర్పాటు
- ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మంత్రి మహేందర్‌రెడ్డి